# మల్లెమొగ్గల గొడుగు

అంటరానోళ్ళ ఆత్మకథలు

# ఓట

ఎండ్లూరి సుధాకర్

శానా రోజుల తరువాత మా గూడెం నుంచి మా ఇంటికొచ్చినాడు వరప్రసాదు. నాకు తమ్ముడు వరసవుతడు.

వుడుకుడుగ్గా పైకి నీల్లు బోసుకోని అన్ని కాపీ నీల్లు తాగినంక వచ్చినా పక్కన కూసున్నడు ప్రసాదు.

"యాంది ప్రసాదా! సంగతులు జెప్పు. వూళ్ళో అందరూ బాగున్నరా?" అనడిగినా

"ఆ..అందరూ బాగున్నరు సుదాకరన్నా! యీ వూర్లో పనుండి వొచ్చినా. నిన్ను జూసినట్టుంటదని యీడికే వొచ్చినా. నువ్వెట్టుండవు?" అనడిగినాడు ప్రసాదు.

నేను బదులు జెబదమని నోరు దెరిచేలోగా మా పక్కింట్లో మంచి గయ్యిన అరువు లినబడ్డయ్యి. ప్రసాదు బెదిరిపొయ్యి అట్టవే జూస్తా వున్నడు.

"ఆడకూతుల్లు అరస్తా వుండరు. యామైందో వన్నా" అన్నడు

నేను పెద్దంగా నవుకోని "నువ్వేం బయపడబాక ప్రసాదా! మాకు రోజూ అలవాటేలే! వోల్లిద్దరూ తోడికోడల్లు. పిడకల కాన్నో, కట్టె వుల్లల కాన్నో తగువుబడతా వుంటరు. దేనికాడ తగువులాడుకు వాలో గూడ తెలియదు" అన్జెప్పినా.

"ఓస్, అంతేనా? నేనింకా యాందోవని బెదిరిపొయ్యినా! యాడికి బొయ్యినా ఈ తగువుల సంగతి యినలేక జస్తుండా! మొన్న ఎలచ్చన్లప్పుడు మనూల్లో గూడా యిట్టనే పన్లేక తగువులు బడి వొకర్నొకరు సావగొట్టుకున్నరు. అదుగో ఆ తీరు మావం కోసమే నన్ను గూడ తోడు రమ్మంటే వొచ్చినా! ఆ వొచ్చినోల్లంతా వోల్ల సుట్టాలిల్లల్లో దిగ్నరులే!"

అని వరప్రసాదు జెప్పేలేకి ఇంగ నేను సంగతేందో జెప్పమని ప్రసాదుని యిసారించినా.

* * * * *

"సుదన్నా! మనోల్లని మంచి దోవన బెట్టలేమన్నా! తినేవోడి బుద్ధి తునకల కాన్నే -బయటపడతదని మనోల్లు రుజువు చేసిన్రు.

మనూర్లో మొన్న ఎలచ్చన్లప్పుడు మనూరి పెదరెడ్డి పోటీకి నిలబడ్డడు.

అయాల మనం గూడెం పెద్ద జకరయ్య రెడ్డింటికి బొయ్యి ఆయన కోసం చేతులు గట్టుకోని నిలబడున్నడు. పెదరెడ్డి నిదర లెయ్యకముందే ఆయనిగ్గాన రావాలని పొద్దన్నే నిదరలేస్తానే వొచ్చి కండవ సంకలో బెట్టుకోని నిలబడుకున్నడు. ఆ ముందు రేతిరి రెడ్డి వోల్ల పాలేరుతో కబురు జేసినాడు జకరయ్యని పొద్దన్నే రమ్మని.

జకరయ్య ఆలోసిస్తా వున్నడు.

సంగతులన్నీ వుసుల్ల మాదిరి ముసురుకుంటా వుండయ్యి

'రెడ్డి యెందుకు బిలిసినాడబ్బా?' అనుకుంటా వున్నడు.

ఈసారి యమ్మెల్లే కోసరమని రెడ్డి శానా పెయత్నాలు జేసి అయిదరబాదుకి బొయ్యి టికట్టు గూడ దెచ్చుకున్నడని అంత లెక్కలా దెలిసిపాయె.

జకరయ్యకి యీ గొడవలన్నీ అర్థంగాక పొయ్యినా ఓట్ల కాలమొచ్చినప్పుడు మాత్తరం కోతలకి బొయ్యి నట్టు గూడెపోల్లందర్నీ కలేసుకోని పొయ్యేది. అందురు వొకమాట మీన నిలబడి వొట్లేసొచ్చేది. ఎప్పట్నుంచో యిట్ట జరుగుతా వుంది.

యిప్పుడేమో కొత్త పారిటీలొచ్చె. కొత్త మనుసులంతా వూల్లోకి జొరబడతా వుండారు. తలొక మాదిరి పెమానాలు జేస్తా వుండరు. తలా వొక మేలు జేస్తమని జెప్పి ఓట్లు దినిపోతా వున్నరు.

మనకాన్నుంచి పెదరెడ్డే రెండు దపాలు యమ్మెల్లేగా నిలబడి శానా ఓట్లు దెచ్చుకోని గెలిసినాడు. పెదరెడ్డి మాత్తరం గవురమెంటుమీన బో కోపంగున్నడు. రొండుసార్లు గెలిసినా గూడా ఆయన్ని మంతిరిని జెయ్యలేదని బో బాద పడతా వున్నడు. అందుకని రెడ్డి పారిటీ మారదామనుకోని ఆలోశనజేసి పారిటీలోకి బొయ్యి టికట్టు దెచ్చుకున్నడు.

ఇంక మనోల్లు ఎప్పట్నుంచో పెదరెడ్డికి వోట్లేసినా ఆయన పారిటీ మారేది ఎవురికీ నచ్చలా! గూడెపోల్లకి మొదల్నుంచి వొక పార్టీకే వోట్లేస్తా వుండారు.

ఎవురు యెన్ని జెప్పినా ఎయ్యాల్సిన గుర్తుకే వోటేసే వోల్లు.

ఈ మరమం పెదరెడ్డికి గూడా బాగా దెలును. వోల్లు మనిసిగ్గాకుండా పార్టీ గుర్తుకే వోట్లేస్తరని ఆయన పసిగట్టినాడు. యిప్పుడు రెడ్డి పార్టీ మారిపోయె, గుర్తూ మారిపోయె!

జకరయ్య ఆలోశన జేస్తా వుండంగనే రెడ్డి యింట్లోనించి బయటికొచ్చినడు. జకరయ్య రెడ్డికి వొంగి దండంబెట్టి,

"నన్ను బిలిసినరంటనే సామీ?"అన్నడు.



"వొచ్చినవంట్రా జక్రయ్యా! నేను పార్టీ మారినా దెలుసా?" అనడిగినాడు.

"తెలునయ్యా"

"వారే! జక్రయ్యా! నేను రొండుసార్లు గెలిస్తిని. నాకు మంత్రి పదవిచ్చిన్రా? పదవి సేతిలో వుంటే మీకోసం నేనెన్నో పన్లు జేయొచ్చు. అయన్నీ ఎప్పుడు జరుగుతయ్యి? నేను మంత్రినైతేనే గదంట్రా? అందుకని మీ జాతి కోసమేన్రా నేను పార్టీ మారింది. ఇప్పుడు మీ వోల్లంతా

## ఆత్మకతలకు స్పందన

తీవ్ర ఛాందస అగ్రహారం పొలిమేరల్లోని దళితవాడలోంచి పెకలించుకొచ్చినవాడిగా, ఆంధ్ర- మూడుదిక్కులే గల దళిత మాండలీకాలతో అనుబంధం గలవాడిగా చెప్తున్నాను. 'దళిత సాహిత్యం పేరుతో ఎక్కువగా ఉద్రిక్త వివాదాలు, కేకలు, ప్రతిజ్ఞలు తప్ప.. సజీవ సాహిత్యం అవేది కవిత్వంలోనూ, కథల్లోనూ ఇంకా రావాల్సి వుంది. 'మనమింకా ప్రాథమిక స్థాయిలోనే వున్నాం. అక్కడక్కడా.. దళిత సంఘాల పేరుతో కొన్ని వెలిసి హడావుడి సాహిత్యాన్ని ప్రకటిస్తున్నా అవి ఇంకా నిలదొక్కుకునే స్థాయికి ఎదగలేదు. ఈ దశలో సుధాకర్ 'అంటరాని నోళ్ళు...' పేరుతో రాస్తున్న కతల్లోనూ కొద్దిగా వెతలు వినబడుతున్నాయి తప్ప 'కథాశిల్పం' బొత్తిగా కొరవడి, దళితుల మాటలకి-మరికొన్ని మాసికలు (అతుకులు) వేసి సంస్కరించే నేపథ్యంగా 'బొంతకుట్టుడు' తరహాగా పోతున్నాయి. నిజానికి అందులో రక్తమాంసాలింకా' చాలా కావాలి. ఇంకో విధంగా చెప్పాలంటే ఇవి 'సుధాకర్'కే ఉపయోగపడుతున్నాయి. ఈ స్థితిలో.. వీటిని విమర్శించి సరైన దారిలో పెట్టాల్సిందే. కాని... పొదాది మాత్రం 'పిచ్చుకపై బ్రహ్మాస్త్రమే' ఆ విమర్శ చేసే పొదా విప్లవ కవిత్వం మాటేమిటి?

'ఏది ఏమైనా ఇలాంటి విమర్శలన్నీ కలిసి దళిత సాహిత్యాన్ని ఉన్నతస్థాయికి చేర్చాలి! అదే అందరి ఆకాంక్ష! దళితులకు కన్నీళ్ళూ, కష్టాలే కాదు, ఉత్సాహాలు, ఉత్సవాలూ.. అన్నీ వున్నాయి జానపద గీతాల్లో. పోకాల్డ్ బ్రాహ్మణ కవిత్వంలోని భావుకత్వం కన్నా మంచి భావుకత్వం, సరసం వున్నాయి. ఇవన్నీ సమపాళ్ళలో మేళవిస్తేనే అది సాహిత్యమవుతుంది. కేవలం.. సమస్యలు, కన్నీళ్ళ గురించే రాస్తే అది 'వన్‌సైడ్' అయి కూర్చుంటుంది. చరిత్రలో దానికి అట్టే చోటుండదు. సుధాకరైనా, ఇంకొకరైనా ఇవన్నీ గుర్తించాలి. లేకుంటే తాత్కాలిక సెన్సేషన్ కావచ్చు కాని సాహిత్యం కాదు.

—డా. కె.సుధాకర్
విశాఖపట్నం

వోట్లేసి వన్ను గెలిపియ్యాల. అయన్నీ మవ్వే జూసుకువాలా!"అన్నడు రెడ్డి.

"మా వోల్లకి యెంత జెప్పివా అర్థం గాదయ్యా! పార్టీ గుర్తుల్నే జూస్తరు. సెప్పి సూస్తావయ్యా!" అన్నడు దండం బెడతా.

"నేనెప్పడూ మీ వోల్ల గురించే తలస్తుంటాన్రా! ఇన్ని రోజులూ నా సేతిలో పవరు లేక మీకేం సెయ్యలేక పొయ్యినా! వన్ను మంతిర్ని గాని య్యండి గవురమెంటు మీ సేతల్లోనే వుంటది" అంటా అరిసేతిలో సొరగం జూపిచ్చినడు రెడ్డి.

"వారే, జక్రయ్యా! ఆ కొట్టాంలో మెత్తబడ్డ దున్నంది గానీ దాన్ని దీసకబొయ్యి కోసుకోని తినండ్రా! నా పేరు జెప్పకోని!"

"వారే కోటేశు! జకరగోడికి దున్నని తోలా!" అని పనోడికి జెప్పి లోపలికి బొయ్యినాడు రెడ్డి.

కోటేశు కాపిడి బుజానేసుకోని కొట్టంలో పసులకి నీల్లు బెడతున్నడు. జకరయ్యకి కోటేశు అల్లుడు వరసవుతడు. కోటేశుకి బిర్రు జాస్తి.

కోటేశు కొట్టంలోకి బొయ్యి పలుపు తాడిప్పి దున్నని జకరయ్యకిచ్చినాడు.

"జకరయ్య మావో! నా పసంతా జూసుకోని సావిడి కాడికొస్తా గానీ, మా కువ్వలు మాకు దీసిబెట్టు. ఇది మా రెడ్డిగోరి దున్నగాబట్టి దీని తలకాయ, గెట్టకాల్లు, గుండి, ఈడిగ, వెరిడా, ఉలవగాయలు మాకే రావాల" అని కోటేశు గట్టిగా జెప్పినాడు.

"అయ్యన్నీ కోసినోల్లకి బోతయ్యిగానీ మీకెట్ట స్తయ్యి? మన పద్దతి నీకు తెలియదా? ఆయ్యన్నీ గావాలంటే మీరేగోసి యెత్తకపోండి"అని జకరయ్య నవతానే జెప్పినాడు.

"అయ్యన్నీ ఈ డెందుగ్గానీ దున్నని దెంకపొయ్యి కొయ్యండి ముందు" అని కసిరినంత పన్జేసినాడు కోటేశు.

* * * * *

గూడెంలో సావిడి కాడ ఈత సాపలు బరిసి దున్నని కోసి కువ్వలు బెడుతున్నరు. గూడెపోల్లందరూ కువ్వల కోసం కాసుకోనున్నరు.

ఆ సమయంలో కోటేశు, తిరుపాలు, జయరాజు, గద్దల మాదిరొచ్చి వాల్రిను. వోల్ల సేతల్లో బానా కర్రలుండయ్యి. కోటేసు గోడు ముందుకొచ్చి పెద్దగా అన్నడు.

"నాగ్గావాల్సిన మాంసం నేను దీసుకుంటా! ఎవుడూ సెయ్యిబెట్టగూడదు. ముందు నేన్జెప్పకున్న సామాన్లు నాకే రావాల! లేకుంటే మీ పిచ్చు దీస్తా.

జకరయ్య గమ్ముమండ్లా! "కట్టుబాట్లు తెలియనోడివంటరా నువ్వు?" అన్నడు కోపంతో.

కోటేశు సుక్కేసుకున్నడు గావాల! అమ్మలక్కలు తిట్లను మల్లుకున్నడు.

"మీ కట్టుబాట్లు నాకాడ చెల్లవు రా! నేను రెడ్డి కాడ పాలేరుని. నా మొకం జూసి దున్నని గూడేనికిచినాడు రా రెడ్డి గోరు. అందుకని దాని బాగాలు నాకే రావాల. దానిమింద అదికారం నాకే వుంటది. నాకు మండితే మంచోన్ని గాదు! అంటా ముందుగాల్లమీన లేస్తున్నడు.

జకరయ్య, అరోను పంతానికి బొయ్యి వొప్ప కోడం లా!

ఇంగ వోల్లకీ యీల్లకీ పంతం పెరిగిపొయ్యి కర్రలు పెకెత్తేదాకా పొయ్యింది సంగతి. నడిమజ్జిన ఎవురు జెప్పినా యెవురూ యినిపిచ్చుకోటంలా!

తగువు పెరగతా వుంది. సేతుల్లేసినాయి. కర్రల్లేసినాయి. ఆకరికి కత్తులు నెత్తుర్లు గక్కినయ్యి. పిల్లోల్లు, ఆడోల్లు యాడోల్లాడ బెదిరిపొయ్యి గుడిసిల్లోకి దూరి పొయ్యినారు. పరస్తితి గోరంగా వుండది. అప్పడుగాని పక్కూరోల్లు రాకుంటే నాలుగైదు తలకాయలు తెగిపొయ్యండేయి. ఎవురెంత జెప్పినా ఎవురూ సర్దుకోలా! కత్తులూ, కర్రలూ తలొంచుకున్నయ్యి గానీ మనసులు తలొంచలా!

ఆ రేతిరి బొయ్యి కోటేశు జకరయ్య మీన పోలీసు కేసు బెట్టినాడు. ఇంగ గూడెమంతా టవున్లోకి పరుగుల్దీసినారు. తెల్లార్తే ఎలచ్చన్లని జెప్పి పోలీసోల్లు ఈల్ల సంగతే పట్టించుకోలా!

కమ్మంగ తునకల కూర వొండుకోని తిందమనుకున్నోల్ల నోల్లల్లో మట్టిబడ్డది. ఇదే సందు జూసుకోని పెదరెడ్డి మనుసులు పొద్దన్నేలేసి గూడెపోల్ల వోట్లన్నీ పలావలా గుద్ది పారేసిను.

ఇంగ తెల్లారి గూడేనికొచ్చి జూస్తే యేముండది?

తునకలూ బొయే! వోట్లూ బోయే! కలిసుండాల్సినోల్లు చియ్యల కోసం కయ్యానికి కాల్లు దువ్వుకున్నరు. గొడ్డుమాయలో బడి నిలువునా మోసబొయ్యినారు.

ఆరేతిరి కోటేశుకి మాత్తరం పెదరెడ్డి కొట్టం కాడ సుక్కా, కోడిముక్కా వంటి కింద కమ్మంగ తగిలిందంట.

అప్పడు బెట్టిన పోలీసుకేసు కోసం యిప్పటికీ యిదుగో యిట్టా టేసన్ల సుట్టూ, కోర్టు సుట్టూ తిరగతా వుండం"

"అదన్నా! మనోడి తెలివి. [illegible] తేరగా దొరికిపోతం" అంటా జెప్పకపోతున్నడు మా పరసాదు.